జగనే మళ్లీ సీఎం కావాలి



కంభం: తురిమెళ్లలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



దర్శి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తాళ్లూరు (ముండ్లమూరు): పేదలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపురంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్స్ పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ వలి, కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు కుమ్మిత జయరామిరెడ్డి, సర్పంచ్ సుమల తాశ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కంభం: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. మండలంలోని తురిమెళ్ల సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయం వద్ద అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నర్సిరెడ్డిపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు సుభద్ర, పల్నాటి బోడయ్య, పిడతల సుజాత, ఎంపీటీసీ ఖాసింబీ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సలీం, కంభం ఉప సర్పంచి సయ్యద్ ఖాసిం, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, యేలం శివ, శ్యామ్, లక్ష్మీరెడ్డి, గాలేశ్వరరావు, ఖాసిం, మధు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని గలిజేరుగుళ్లలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని బుధవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును, బస్టాండ్ ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు కుంపటి సురేష్, మాజీ ఎంపీటీసీ దప్పిలి సంభూత రెడ్డి, సచివాలయ కన్వీనర్ తిరుపతిరెడ్డి, నాయకులు అంకిత ప్రసాద్, బాలయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దర్శి: రాష్ట్రం అభివృద్ధితో పాటు పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొర్లమడుగు, త్రిపుర సుందరిపురం సచివాలయంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

దొనకొండ: జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని మండల జేసీఎస్ కన్వీనర్ గుంటూ పోలయ్య అన్నారు. మండలంలోని మంగినపూడి సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. బూమనపల్లి సర్పంచి చిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. జెండాను ఎగురవేసి సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. తహసీల్దార్ సువర్ణ, ఎంఎల్‌ఓ కాలూరి మార్టిన్, గ్రామ కార్యదర్శి నాగార్జున్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో కోట్ల రూపాయల నిధులతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించారని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని గొట్లగట్టు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గొట్లగట్టు గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.27 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ వెంకటకొండయ్య, గ్రామ పార్టీ నాయకులు చినకాశయ్య, కమలయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని పార్టీ మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పొదిలి మండలంలోని ఆముదాలపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.22 కోట్ల వెచ్చించినట్లు తెలిపా. అనంతరం పార్టీ జెండా ఎగురువేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు సంక్షేమ లబ్ధి బోర్డులను ఆవిష్కరించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్ నూరు శాతం అమలు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరిమల్లె శ్రీనివాసులు, మాదాలవారిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు పొన్నపాటి శ్రీనివాసరెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట శేషయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్‌లు మీరయ్య, యక్కంటి రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో రూ.31.40 కోట్లను అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మురారి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కందుల సుజాత, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వెలుగొండారెడ్డి, కాశయ్య, భాస్కర్‌రెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్రపుశాల సచివాలయం పరిధిలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవరత్నాల పథకాలను అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకున్నారని, సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించి రోడ్లు, డ్రైనేజి ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. తొలుత అభివృద్ధి-సంక్షేమ డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి సంక్షేమం, అభివృద్ధిపై ప్రచారం చేశారు. సర్పంచ్ వాడాల పద్మవీరయ్య ఇంట్లో పల్లె నిద్రచేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఎస్.జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, నాయకులు ఎన్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు స్వర్ణయుగంగా ఉందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఐటీవరం సచివాలయం -1 పరిధిలో సర్పంచ్ బుజ్జిబాయ్ అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో 4 కోట్ల 69 లక్షల రూపాయల నిధులతో ఖర్చు చేసిన సంక్షేమ బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, ఎంపీటీసీ లాజర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు చరణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పున్నారెడ్డి, మాజీ సర్పంచ్ సామేలు, చెంబిరెడ్డి, బ్రహ్మారెడ్డి, హనుమంతరెడ్డి, నాసర్‌రెడ్డి పాల్గొన్నారు.



తాళ్లూరు: బుక్‌లెట్స్ పంపిణీ చేస్తున్ననాయకులు



బేస్తవారిపేట: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆముదాలపల్లిలో సంక్షేమ లబ్ధి బోర్డులు ఆవిష్కరణ



వై.పాలెం: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



పుల్లలచెరువు: ఐటీవరం సచివాలయంలో..



గొట్లగట్టులో సంక్షేమ పట్టిక ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



మీర్జపేటలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బీమా నగదును అందజేస్తున్న కౌన్సిలర్ బుశ్శెట్టి

మార్కాపురం టౌన్: స్థానిక గాంధీ బజారు సచివాలయం పరిధిలో మృతి చెందిన రమణమ్మ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం బుధవారం రూ.10 వేలు అందజేసినట్లు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు తెలిపారు. రమణమ్మ కుమార్తె పోసాని అనంతలక్ష్మికి నగదు అందించామని ఇన్‌చార్జి వార్డు అడ్మిన్ సెక్రటరీ పి.నాగభూషణం చెప్పారు. కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ సిహెచ్ నాగేశ్వరరావు, వలంటీర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం ప్రారంభం

బేస్తవారిపేట: స్థానిక చిన్న కంభం రోడ్డులోని కాశీ చంద్ర మౌళీశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 30న వాస్తు మండప ఆరాధనలు, వాస్తు పరియజ్ఞీకరణం, డిసెంబర్-1న హోమాలు, చండీ హోమాలు, దేవతా హోమాలు, పూర్ణాహుతి, మధ్యాహ్నం కాశీ చంద్ర మౌళీశ్వరస్వామి, జ్ఞానప్రసనాంబ అమ్మవార్ల శాంతి కళ్యాణం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఉంటుందని చెప్పారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

క్రీడాపోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

కొమరోలు: రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని, పోటీలకు క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నరసయ్య తెలిపారు. 15 ఏళ్లు నిండిన స్త్రీ, పురుషులు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

తురిమెళ్లలో గ్రామసభ

కంభం: ప్రతి రైతు పొలంలో ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవాలని ఏపీఓ ఏడుకొండలు కోరారు. మండలంలోని తురిమెళ్లలో బుధవారం సర్పంచ్ సుభద్ర అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి పనులు గుర్తించి గ్రామసభ ఆమోదం పొందడంలో భాగంగా గ్రామ సామాజిక పటం, వనరుల పటం వేసి ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వరి రైతులకు సూచనలు

కంభం: వరిపైరులో ఎలుకల నివారణకు బియ్యపు నూకలు 960 గ్రా, నూనె 20 ఎంఎల్, బ్రోమోడయోలిన్ 20 గ్రాములు కలిపి పేపర్లలో పెట్టి వాటిని ఎలుకల రంధ్రాలను గమనించి అందులో పెడితే ఎలుకలు చనిపోతాయని మండల వ్యవసాయాధికారి డి.స్వరూప తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తురిమెళ్ల రైతు భరోసా కేంద్రం పరిధిలోని వరి పైరును వ్యవసాయాధికారులు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏఈఓ పాపారావు, వీఏఏలు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దను పరిశీలించిన ఎంపీడీఓ

అర్ధవీడు (కంభం): జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి అన్నారు. మండలంలోని దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంఈఓ సత్తార్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, సౌకర్యాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వాటర్‌క్యాన్లు వితరణ



వాటర్ క్యాన్లు అందజేస్తున్న కుమార్

మార్కాపురం: ప్రముఖ పారిశ్రామికవేత్త రావికింది కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా భగత్‌సింగ్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి మూడు వాటర్ క్యాన్లను బుధవారం అందజేశారని కార్యకర్త వెంకటరత్నం, శ్రీదేవి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో వాటర్ క్యాన్లు అవసరం కావడంతో అడిగిన వెంటనే అందజేసిన కోటేశ్వరరావు, వి.కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీసింగ్, కార్యకర్తలు పద్మావతి, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

ఇరుముడికి జెడ్పీ చైర్‌పర్సన్ హాజరు



అయ్యప్ప స్వాములతో బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని పసుపుగల్లులో వైఎస్సార్ సీపీ అభిమానులు అయ్యప్ప మాల ధరించి దీక్ష అనంతరం బుధవారం ఏర్పాటు చేసిన ఇరుముడి కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు హాజరయ్యారు. స్థానిక శివాలయం వద్ద మాల ధరించిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు వెళ్లేందుకు ఇరుముడి కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వాములను కలిసి ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్‌ల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, బిజ్జం వెంకటరమణారెడ్డి ఉన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన శాఖాధికారులు

పెద్దారవీడు: పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అనుసరించడం ద్వారా రైతులకు లాభాలు సమకూరుతాయని ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్ అన్నారు. పెద్దారవీడు రైతు భరోసా కేంద్రంలో ఒంగోలు ప్రాంతీయ ఉద్యాన శిక్షణ సంస్థ వారిచే పండ్ల తోటల పెంపకం, మిరప సాగుపై రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పంటలో అధిక నైట్రోజన్ ఎరువులు వాడరాదని, సూక్ష్మధాతు లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని, సల్ఫేట్ రూపంలో నత్రజని అందించాలని చెప్పారు. అర్‌హెచ్‌టీఐ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. రసం పీల్చే పురుగుల నివారణకు పంట పొలం మధ్యలో ఎకరానికి 25 నుంచి 35 వరకు నీలి నీలం, పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మిరప పంటను శాస్త్రవేత్తలు పరిశీలించి తామర పురుగులు ఉన్నట్లు గుర్తించారు. దాని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాము, ఫిప్రొనిల్ 2 ఎంఎల్ లేదా క్లోరోపైరిపాస్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి అవసరాన్ని బట్టి పిచికారీ చేయాలని సూచించారు. ఏఓ బుజ్జిబాయి, మార్కాపురం హెచ్‌ఓ డి.రమేష్, వీఏఏ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పీడీ కుటుంబానికి సంక్షేమ నగదు అందజేత



నగదు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

మార్కాపురం టౌన్: మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన కె.సోమశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నగదు అందజేసినట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు ఓవీ వీరారెడ్డి బుధవారం తెలిపారు. సోమశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. రూ.1.50 లక్షల రూపాయల నగదును సోమశేఖర్‌రెడ్డి సతీమణి వసుంధరకు అందజేశారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి శేషయోగయ్య, సంఘ నాయకులు శ్రీనివాసనాయక్, కృష్ణమూర్తి, కొండయ్య, శ్యామ్ సుభకర్, శ్రీనివాసరెడ్డి, ఫణీంద్ర, అంకమ్మ, విజయలక్ష్మి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లోక్‌అదాలత్‌లో 19 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న ఎస్ఏఓ ప్రవీణ్

యర్రగొండపాలెం: స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన విద్యుత్ లోక్‌అదాలత్‌లో 19 అర్జీలు వచ్చాయి. విద్యుత్ బిల్లులు సక్రమంగా రావడం లేదని, అధికంగా బిల్లులు నమోదు అవుతున్నాయని, మీటర్లు సక్రమంగా పనిచేయడం లేదని, రీటింగ్ ఎక్కువగా చూపుతున్నాయని వినియోగదారులు లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు చేశారు. విద్యుత్ బిల్లులు నమోదు చేసే రీడర్స్ సక్రమంగా చేయడం లేదని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని లోక్‌అదాలత్‌లో పాల్గొన్న ఒంగోలు సీనియర్ అకౌంట్ ఆఫీసర్ కె.ప్రవీణ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రీడింగ్ తీసే సమయంలో లైన్‌మెన్‌లు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా 6 అర్జీలను ఆయన తక్షణమే పరిష్కరించారు. ఏఈ అల్లూరయ్య, జేఏఓ జాన్సన్ పాల్గొన్నారు.

ఫ్లూబెండామైడ్‌తో మచ్చల పురుగు నివారణ



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయశాఖ ఏడీఏ

బేస్తవారిపేట: కంది పంటలో మారుక మచ్చల పురుగు కనిపిస్తోందని, ఈ పురుగు గూడుగా ఏర్పరచుకుని లోపల పండి కాయలను తినడంతో నష్టం జరుగుతుందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద ఓబినేనిపల్లెలో కంది పంటలను ఆయన పరిశీలించారు. పురుగు నివారణకు ఫ్లూబెండామైడ్ రసాయనాన్ని ఎకరాకు 40 ఎంఎల్ లేదా ఏమమెక్టిన్ బెంజోయేట్ మందును ఎకరానికి 100 గ్రాములు పచికారీ చేయాలని సూచించారు. ఏఓ జక్కం మెర్సీ, వ్యవసాయ సాంకేతికాధికారి షేక్ బాషా, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. ఒకరికి తీవ్రగాయాలు

త్రిపురాంతకం: ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని గుండ్ల కమ్మలో ఇసుక తీసుకొస్తుండగా సోమేపల్లి పొలాల్లో ట్రాక్టర్‌బోల్తా పడింది. ప్రమాదంలోగణపవరం గ్రామానికి చెందిన రామాంజనేయులు రెండు కాళ్లు విరిగాయి. త్రిపురాంతకం పీహెచ్‌సీలో వైద్యసేవలందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారులు

కొనకనమిట్ల: రైతులు వాతావరణానికి అనుగునంగా ఉండే పంటలు సాగు చేయడంతోపాటు పంటల సంరక్షణ కోసం అధికారుల సూచనలు తప్పక పాటించి అధిక దిగుబడులు పొందాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎం.వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల గ్రామంలో జాతీయ ఆహార భద్రతా మిషన్, పొలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. మొగ్గ, పూత దశలో ఉన్న కందిలో చిగురు ఎండిపోవటంతోపాటు మారుకా మచ్చల పురుగు ఆశిస్తోందన్నారు. కందిలో సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో దర్శి ఏడీఏ బాలాజీ నాయక్, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ



ర్యాలీ చేస్తున్న మహిళలు

యర్రగొండపాలెం: జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా స్థానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ చేశారు. జెండర్ ఆధారంగా వివక్ష చూపడం సరైనది కాదని, బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. డీఆర్‌డీఏ ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, ఏపీఎం కృపమ్మ, సీసీలు నాగయ్య, ఇబ్రహీం, మాధవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

పొదిలి రూరల్: క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకోవడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమని నోడల్ అధికారి కృష్ణ పేర్కొన్నారు. బుధవారం పాములపాడు, ఈగలపాడులో నిర్వహించిన కార్యక్రమాల్లో 17 కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగహన కల్పించారు. ముదుగా ప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని వివరించి ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ పేరం చంద్రమ్మ, పేరం కొదండరామిరెడ్డి, దర్శి కేవీకే శాస్త్రవేత్త ఉషారాణి, ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, ఏఓ జైనుల్‌బ్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, వైద్యాధికారి సుగుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ

మార్కాపురం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తోట చందన ఆధ్వర్యంలో ఐటీసీతో కలిసి పనిచేస్తున్న ఎన్‌జీఓ బీఏఐఎఫ్ సమన్వయంతో ఉపాధి హామీ సిబ్బందికి సాధారణ వనరుల పునరుద్ధరణపై బుధవారం శిక్షణ ఇచ్చారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ జీవరత్నం, బీఏఐఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

దర్శి: మండలంలోని మోటుపల్లికి వెళ్తున్న ఇద్దరిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మానరాతి బాలయ్య (65) అనే వ్యక్తి మృతి చెందగా జున్ను కొండయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం రాత్రి జరిగింది. వివరాలు.. బాలయ్య, కొండయ్యలు దర్శిలో పనులు ముగించుకుని తమ స్వగ్రామం మోటుపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గంమధ్యలో ప్రమాదం జరిగింది.

కార్యకర్తను పరామర్శించిన బూచేపల్లి

కురిచేడు: అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్త ఇందూరి సుబ్బారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వీరితో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.